

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 7, సెప్టెంబర్ 2025 | పేజీలు 4

# మారబోతున్న అమ్రాబాద్ రూపురేఖలు

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-సెప్టెంబర్ 06:

అమ్రాబాద్ మండల హెడ్ క్వార్టర్‌లో రోడ్డు విస్తరణ పనులు మరియు రోడ్డు డ్రైనేజీ, పనులకు అదనంగా మరో 11కోట్లు అందులో భాగంగా పనులను పరిశీలించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్రాబాద్ మండల కేంద్రంలో రోడ్ మరియు డ్రైనిజ్ సరిగ్గా లేక గత 20 సంవత్సరాల నుంచి గ్రామ ప్రజలు అవస్థులు పడుతున్నారాని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసిన అమ్రాబాద్ గ్రామంలో కనీసం ఒక రోడ్డు కూడా వెయ్యని నీచ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల వ్యవధిలోనే మండల హెడ్ క్వార్టర్ కి రోడ్డు



వేయించడం జరుగుతుందని. అదేవిధంగా రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ప్రస్తుతం రెండు కోట్ల 30లక్షలతో ఎస్సీ హాస్టల్ నుండి మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదలకు

# ఆత్మగౌరవం



- అభివృద్ధి, సంక్షేమం రెండింటిని జోడెద్దుల వలె ముందుకు తీసుకెళ్తున్నాం
- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పెద్దమందడి, (నేటి ఫోకస్ న్యూస్):

గూడు లేని పేదలకు సొంతింటి కలను నిజం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా పెద్దమందడి మండలం మంగంపల్లిలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇండ్లను ఆయనతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక మిగతా 2లో..

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే

# చర్యలు తప్పవు

## రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్



తొర్రూరు, (ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-సెప్టెంబర్ 06:

వైద్య సేవలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని రాష్ట్ర ప్రజారోగ్య విభాగం డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని మాటేడు గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని డాక్టర్ రవీంద్రా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణకు చర్యలు, ప్రసవాలు, దీర్ఘకాలిక మిగతా 2లో..





# మారబోతున్న అమ్రాబాద్ మండల రూపురేఖలు

(మొదటి పేజీ తరువాయి)



బ్యాంకు వరకు జరుగుతున్న విస్తరణ పనులు దానితో పాటు దానికి అదనంగా 11కోట్ల రూపాయలు సాంక్షన్ రా వడం జరిగిందని. అందులో భాగంగా ఈరోజు అమ్రాబాద్ గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో అమ్రాబాద్ మండల రూపురేఖ లు మార్చేందుకు నా సహాయ శక్తుల ప్రయత్నిస్తానని చెప్పు కొచ్చారు. అభివృద్ధి విషయంలో ఎంత మంది కుట్రలు పొందిన, ఎవ్వరు అడ్డు వచ్చిన, ఆది ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు, అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ కుల, మత, ప్రాంత బేధాలు లేకుండా సహకరించాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాధులకు అందిస్తున్న మందులు, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తల పై ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ రవి రాథోడ్‌తో కలిసి డాక్టర్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులను అందించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నార్మల్ డెలివరీల బాధ్యత ఆశా వర్కర్లదేనని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గర్భిణుల వద్దకు వెళ్లి బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా, సహజ కాన్పుకు ఫిజికల్ యాక్టివిటీస్‌పై అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులు, గర్భిణీలకు టీకాలు అందించడం, అవసరమైన పరీక్షలు, ఎన్సీడీ కార్యక్రమాలు, టిబి, లెప్రసీ, పోలియోలపై స్థానికులకు అవగాహన కల్పించడం వంటివి విధిగా చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి, వైద్యాధికారి నందనాదేవి, ఎం ఎల్ హెచ్ పి సాయికుమార్, డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి, సిహెచ్ఓ విద్యాసాగర్, సూపర్వైజర్లు జిలుకర రమేష్, కమల, ఏఎన్ఎం చంద్రకళ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.







# పేదల ఆత్మ గౌరవం ఇందిరమ్మ ఇల్లు

(మొదటి పేజీ తరువాయి)

శాసనసభ్యులు మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించి దంపతులకు నూతన వస్త్రాలు అందించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిని జోడెద్దుల వలె ముందుకు తీసుకు వెళుతున్నామని అన్నారు. గత పాలకులు రాష్ట్రంపై 8.19 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారని విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో చేసిన అప్పుల వల్ల ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చినా ఇచ్చిన హామీలు మాత్రం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని చెప్పారు. ప్రజల దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల దీవెనలు అందుకుంటుందని గర్వంగా చెప్పారు. ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్, 21 వేల కోట్లతో రుణమాఫీ, ఏడాదికి 12వేల చొప్పున రైతు భరోసా, ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. ప్రజా పాలనలో తొలి విడతగా 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేసి ఇండ్లు లేని పేదలకు సొంతింటి కల నెరవేరుస్తామని అన్నారు.

**జిల్లా కలెక్టర్ బాగా పనిచేస్తున్నారు..**

వనపర్తి జిల్లాలో కలెక్టర్ ఆదర్శ సురభి చాలా బాగా పనిచేస్తున్నారని మంత్రి శ్రీనివాసరెడ్డి కితాబు ఇచ్చారు. ప్రజలకు బాగా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే అధికారులను అక్కున చేర్చుకుంటామని దురుద్దేశపూర్వకంగా పనిచేసే అధికారులను చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మేఘారెడ్డిని గెలిపిస్తే వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని మాట ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇప్పటికే వెయ్యి కోట్లు ఒకసారి మరోసారి 280 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి పరంగా రాష్ట్రంలో పాలేరు నియోజకవర్గం తర్వాత అంతటి ప్రాధాన్యత వనపర్తి నియోజకవర్గానికి కల్పించాలని ఆయన మంత్రిని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు (రెవెన్యూ) కీమ్యా నాయక్, (లోకల్ బాడీస్) యాదయ్య, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ పాఠశాలలో బెంచీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 6:** విద్యార్థుల యొక్క చదువుతోపాటు కనీస వసతులు ఉండాలని ఉద్దేశ్యముతో ప్రైవేటు పాఠశాలలో ఉన్నటువంటి వసతులు కూడా ప్రభుత్వ పాఠశాలలో ఉండాలని ఉద్దేశముతో అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో ఉన్నటువంటి జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ చైర్మన్ మద్దిమడుగు దేవస్థాన కమిటీ డైరెక్టర్ ఎడమ హల రాజు వారి జన్మదిన సందర్భంగా అమ్రాబాద్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఉన్నంటూ ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు బెంచీలను డొనేట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు పాల్గొని డొనేట్ చేసిన బెంచీలను రుబ్బెను కట్ చేసి ప్రారంభించడం జరిగినది. తదనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి అదేవిధంగా దేవస్థాన కమిటీ చైర్మన్ రాములు,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్ విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగినది.





# వనపర్తిలో గణనాథుడి లడ్డూ వేలం రికార్డు బ్రేక్






**-రాజా మహల్ గణనాథుడి లడ్డును 8 లక్షలకు దక్కించుకున్న జగదంబ జూవేల్లెర్స్.**

**-అత్యంత భక్తి శ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలో కనీ విని ఎరుగని రీతిలో లంబోదరుడి లడ్డుకు భారీ డిమాండ్ పెరిగింది. వనపర్తి పట్టణ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజా మహల్ (పాలిటెక్నిక్) ఎదుట ప్రతిష్టించిన అలంకార గణపతి లడ్డు వేలం పాట లక్షల్లో పలికింది. 11 రోజులపాటు నిత్య హెూమాలు, అభిషేకాలు, పూజలు, నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టడంతోపాటుగా గణపతి మూర్తి రమనీయ రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడంతో ప్రతిరోజు 5వేల మంది పైచిలుకు గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ క్రమంలోనే ఉత్సవ కమిటీ గణనాథుడికి అత్యంత దర్శనీయ ప్రాధాన్యత పెరుగుతూ వచ్చింది. సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వినాయక చవితి నుంచి నవరాత్రుల వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా పూజలు చేశారు.

దీంతో శనివారం నిర్వహించిన వేలంపాటకు భారీగా డిమాండ్ పెరిగింది. గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాటకు 25 వేలను ఖరారు చేయగా అక్కడి నుండి భక్తులు పోటీ పడుతూ వేలు దాటి ఒకటి, రెండు, ఐదు లక్షలు దాటి ఎవరు ఊహించని రీతిలో ఏకంగా ఎనిమిది లక్షల ఒక వెయ్యి నూటా పదహారు (810116) రూపాయలకు

జగదాంబ జూవేల్లెర్స్ యాజమాన్యం సమాధాన్ దంపతులు గణనాథుడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ వేలంపాట వనపర్తి పట్టణంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు డి. కిరణ్ కుమార్ (ప్రభుత్వ ప్లీడర్) చీర్ల చందర్, ఆర్.బి రవి సాగర్, గట్టు వెంకన్న, వాకిటి ఆదిత్య, శ్రీకాంత్, నరేష్, రాము, దిలీప్, ఉప్పల భాస్కర్ పాల్గొన్నారు.



# సీతారాం నాయక్ మాతృమూర్తి కన్నుమూత

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 06

పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్ తల్లి బానోత్ నాగమ్మ (80) వృద్ధాప్యంతో ఇటీవల మృతి చెందారు. సీతారాం కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నాయకులు రంగు మురళి గౌడ్, పొడిశెట్టి సైదులు గౌడ్, బానోత్ గోపాల్ నాయక్, దాసరి శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్, దుంపల శ్యాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.



# సంబరాల నడుమ గణనాథునికి వీడ్కోలు

## ప్రశాంతంగా నిమజ్జనం

తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 06

సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు విఘ్నేశ్వరునికి విశిష్ట పూజలను అందించడం, స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను వేదబ్రహ్మణుల సమక్షంలో నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని,స్వామివారి పూజలు ఎన్నో లాభాలు కల్పిస్తాయి..పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి వివిధ గణపతి మండపాల్లో నిర్వహించినటువంటి నిమజ్జన మహెూత్సవ పూజలు ఘనంగా జరిగాయి.విఘ్నాలకు అధిపతి అయినటువంటి ఆగణనాథుని కొల్చడం ద్వారా మన జీవితంలో ఎదురైనటువంటి సమస్యలతో పాటు విజయానికి అడ్డుగా ఉన్నటువంటి అడ్డంకులను తొలగించవచ్చు.గణనాథుని తొమ్మిది రోజులపాటు వివిధ రకాల పూజలతో స్వామివారిని చాలా వైభవంగా పూజించడం జరిగింది.తొర్రూర్ పెద్ద చెరువులో గణనాథులను ప్రశాంతంగా నిమజ్జనం చేశారు.

# మెడిసిన్, లైఫ్ సైన్స్ కోర్సులకు హెల్త్ కేర్ లో అద్భుత అవకాశాలు





తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 06

మెడిసిన్, లైఫ్ సైన్స్ కోర్సులకు హెల్త్ కేర్ లో అద్భుత అవకాశాలు ఉంటాయని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు.

కళాశాల ప్రిన్సిపల్ జాటోత్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ సుగుణాకర్ రాజు ప్రసంగించారు.

ఒకప్పుడు మెడిసిన్, లైఫ్ సైన్స్ కోర్సులకు మాత్రమే అవకాశాలు ఉండవని, ప్రస్తుతం హెల్త్ కేర్ సంబంధించిన ఒకేషనల్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు.

ఎంఎల్ టీ, ఎం పీ హెచ్ డబ్ల్యు, ఈటీ, డెయిరీ కోర్సులు చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఇంటర్ తో సమానంగా ఉండే వృత్తి విద్య కోర్సులతో ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. వైద్యరంగంలో డాక్టర్లకు అనుసంధానంగా పనిచేసే సాంకేతిక, సహాయ సిబ్బంది అవసరం ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని దాని సహకారం దిశగా కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.అశోక్, డైరెక్టర్లు భూక్య శ్రీను,మచ్చ సాగర్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్, అధ్యాపకురాలు బందు సంధ్య, విజయ, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడ్చల్ కలెక్టరేట్ వద్ద మహాధర్నా

ఉప్పల్, సెప్టెంబర్ 6,నేటి ఫోకస్ న్యూస్:



మేడ్చల్ జిల్లా ఉప్పల్ కేంద్రంలోని వికలాంగుల కాలనీలో శుక్రవారం పత్రికా సమావేశం జరిగింది. ఎమ్మార్పీఎస్ మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్‌కుమార్ మాదిగ మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు రెట్టింపు చేయాలని, 20 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కోరిపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. సెప్టెంబర్ 8న "చలో మేడ్చల్ కలెక్టరేట్" పేరుతో మహాధర్నా చేపడుతున్నట్లు నాయకులు వంగ ప్రణయ్ మాదిగ, కొరపాక అంజి మాదిగ ప్రకటించారు. ఉప్పల్ నియోజకవర్గం నుండి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి మహేష్ కుమార్ గౌడ్ : కరాటే శ్రీరామ్

హైదరాబాద్, సెప్టెంబర్ 6, నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కార్యకర్తలకు అండగా, అన్ని వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్ పేర్కొన్నారు. "మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వం కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్నిస్తోంది. ఆయన భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని విశ్వసిస్తున్నాం" అని కరాటే శ్రీరామ్ అభిప్రాయపడ్డారు.

# జీవో నెంబర్ 64 అమలును నిలిపివేసి పాత పద్ధతిలోనే జీతాలు చెల్లించాలి

**- ట్రైబల్ హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వైస్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలి**

**- 9న జరిగే చలో ప్రజా భవన్ జయప్రదం చేయండి**

**- సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు**



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ సెప్టెంబర్ 06

గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీవెజ్ కాంటినెంట్ పార్ట్ టైం వర్కర్లు గత 30 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్న వాటిని తగ్గిస్తూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 64 ను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు

అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం వెనకాల ఉన్న గిరిజన ఏ టీ డి ఓ భవనం తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ వర్కర్స్ యూనియన్ జేఏసీ సమావేశము రాష్ట్ర నాయకులు సురేందర్ అధ్యక్షత వహించారు

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 64 ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమని వెంటనే ఆర్జీ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆ జీవో తీసుకురావడం వలన డైలీవైజ్ వర్కర్ల వేతనాలు 15 వేల వరకు తగ్గుతున్నాయని వేతనాలు తగ్గితే వారి కుటుంబం ఎలా గడుస్తుందని సుప్రీంకోర్టు ఒక కార్మికుడు బ్రతకాలంటే కనీస వేసిన చట్టాన్ని అమలు చేసి తీరాలని చెబుతున్న బే ఖాతాలు చేస్తూ కొత్త జీవోలు తీసుకొస్తూ కార్మికుల హక్కులను కాలు రాయడం దుర్మార్గం అని వెంటనే ఆ జీవోలను రద్దుచేసి కార్మికుల వేతనాలు పెంచుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

హాస్టల్స్ లలో కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు చేతలు మరియు ఐడి కార్డు ఇవ్వాలని 12 నెలలకు వేతనాలు దసరా సెలవులు సంక్రాంతి వేసవి సెలవులు ఇవ్వాలని 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై డిమాండ్లు



పరిష్కారం చేయకపోతే ఈనెల తొమ్మిదో తారీఖున ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమం చేసి తీరుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు గోపాల్ సురేందర్ భారత్,జిల్లా యూనియన్ జేఏసీ అధ్యక్షులు, కార్యదర్శులు పర్వతాలు, ఓంప్రశాంత్, ముసలయ్య, ఎల్లమ్మ రాంజీ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**-కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పెద్దమందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ పథకంలో భాగంగా నూతనంగా నిర్మించుకున్న ఇండ్లను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి లు ప్రారంభించారు. అనంతరం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు నేతృత్వంలో 15 మంది బిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్పేట మండల ఇన్చార్జి సత్యశీలా రెడ్డి, వేణు, చెన్నకేశవులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.

శనివారం పెద్దమందడి మండలం వెల్టూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

జ్వరాలతో వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని, ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తే రక్త నమినాను ఎలిజా పరీక్షకు పోయించాలని వైద్యులను ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలోనే రోగాన్ని గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించవచ్చు. జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, కేజీబివి లు, అన్ని వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రతి రోజు కొన్ని పాఠశాలల చొప్పున అందరికీ ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది లేదా మరేదైనా సమస్యలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన వైద్యం, గర్భిణీలకు సమయానుసారం పరీక్షలు చేయాలని ఆదేశించారు.

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# నేడే తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ సెప్టెంబర్ 06

తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొన్న ప్రజాసంఘాలు ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు కళాకారులు రచయితలు పాత్రికేయులకు మళ్లీ దశ ఉద్యమకారుల నాయకులు కాశన్న యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ 7 సెప్టెంబర్ 2025 రోజున ఉదయం 11 గంటలకు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ భవనము ఎందు తెలంగాణ మలిదశలో పాల్గొన్న ప్రజా సంఘాలు ఉద్యోగ విద్యార్థి సంఘాలు కళాకారులు రచయిత్రులు పాత్రికేయులు మరియు ఇతర రాజకీయ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మెహబూబా అలీ శ్రీను లక్ష్మణ్ అనిల్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# యూరియా కొరతను వెంటనే నివారించి రైతులకు యూరియా సరిపడా పంపిణీ చేయాలి




**- అచ్చంపేట పిఎసిఎస్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**- రైతు గోస వినండి యూరియాను సకాలంలో సరిపడా రైతులకు అందించండి.**

**- సిపిఎం పార్టీ అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు డిమాండ్.**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ సెప్టెంబర్ 06

అచ్చంపేట సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జర్పుల శివ నాయక్ అధ్యక్షతన రైతులకు యూరియా కొరతను నివారించాలని అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అచ్చంపేట మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా అందించడంలో పాలకవర్గాలు విఫలం చెందారని రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా తమ తీరు మార్చుకొని రైతులకు కావలసినంత యూరియా సరఫరా చేసి యూరియా కొరతను నివారించి రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాల కోసమే పనిచేస్తామని చెబుతున్న పాలక పక్షాలు దానిని అమలు చేయడంలో తమ చేతలతో నిరూపించుకోవడం లేదన్నారు. వట్టి మాటలు కట్టిపెట్టి ఇప్పటికైనా రైతులకు సకాలంలో యూరియా అందించాలని లేకపోతే రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరింత పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ మల్లేష్ బి రాములు రైతులు వెంకటయ్య, చంద్రు, లింగమ్మ , రామచంద్రయ్య, అంజనమ్మ, గణేష్ నాయక్, లాలిబాయి, చిన్నిబాయి, వెంకటయ్య , సతీష్ తదితరులు పాల్గొన్నారు.